# మంద హెచ్చుల గొల్ల కథ

యాదవుల చరిత్రచెబుతూ యాదవుల వద్ద నుండి పారితోషికం తీసుకొని జీవించేవారిని మందహెచ్చులు లేక మందెచ్చులువారని అంటారు. మందహెచ్చుల గురించి వివిధ ప్రాంతాల్లో రకరకాల కథలు కలవు. వీరు వంశపారంపర్యంగా మేకలకు గొర్రెలకు జబ్బువచ్చిన నయంచేస్తున్నందున వారిని మంద (గొర్రె , మేకల మందలు) ఆరోగ్యం మరియు పెంపుకుగాను వీరిని ప్రార్థనచేయుటకు పిలుస్తారు. వారివలన మందపెరుగుతుంది. (హెచ్చును). కావున మంద హెచ్చులని పేరువచ్చింది. ఇంకొక కథ ఏమనగా వీరి కుల ఆద్యుడు యాదవకుల పురుషునికి శారదకుల స్త్రీకి జన్మించాడని, ఆమె గర్భవతి అయినప్పడు శారదకులంవారు ఆమెను వారికులంనుండి వెలివేసినారని చెబుతారు. వెలివేయబడిన ఆ శారదస్త్రీ గొర్రెల మంద మధ్యన ప్రసవించిందనీ ఆ మురికి ప్రదేశంలోనే అతనిని పెంచిందని, గొర్రెల మలమూత్రంల మధ్యపెరిగినవాడు కావున మంద ఎచ్చుఅని వీరికి పేరువచ్చిందని అంటారు.



మంద హెచ్చులు గ్రామదేవతలైన గంగానమ్మ, పోలేరమ్మ, ఎల్లమ్మ దేవతలను భక్తితో కొలుచునప్పటికి వీరు వైష్ణవ సాంప్రదాయపరులు. అనగా విశిష్టాద్వైత శ్రీ రామానుజ మతాన్ని అనుసరించువారు. వీరు కాటంరాజు కథను మట్టిలో మరియు చెక్కలతో చేసిన బొమ్మలతో ఒక బల్లపై పేర్చి కర్రతో బొమ్మలను చూపుతూ కథ చెబుతారు. ఇద్దరు వ్యక్తులు కొట్టుకొను సన్నివేశం చూపునపుడు రెండుచేతులతో చెరి ఒక బొమ్మ తీసుకొని ఒకదానికి అభిముఖంగా ఇంకొకబొమ్మను చూపుతూ వారియొక్క వాగ్యుద్ధమును తమ మాటలతో చెపుతూ సన్నివేశాన్ని రక్తికట్టించెదరు. ముఖ్యకథకుడు

ధోతి ధరించి జేబురుమాలను తలకు చుట్టుకొని రెండువైపులా వెండితో తాపడముచేసిన కర్రపట్టుకొని కథ చెప్పను. ఇతనికి చెవికిపోగులు, ముక్కుకు పోగులు, మెడలో గొలుసు ఉండును. తలజుట్టు చాలా పొడుగుగా ఉండి ఆడవారివలె జడవేసుకొనును.

వీరు (1) శ్రీకృష్ణ (2) బలరామ (3) గంగాదేవి (4) కాటంరాజు (5) పెద్దిరాజు మొదలయిన కథలు చెప్పదురు. అనగా యాదవకులంలో ప్రముఖుల కథను యాదవులకు వినిపిస్తారు.

**వీరి కథకు వాద్యాలు :**

డోలు -1, నపీర -1, బుగ్గ -1, తాళాలు - 2, మగకళాకారులు -3, ఆడకళాకారులు -3, బాలకళాకారులు -1